
తెలుగు దినపత్రిక
ప్రభాత
jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 69
పేజీలు : 4
వెల : 4
మల్కాజిగిరి
గురువారం, 21-09-2023

జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్‌లో
నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలనుకుంటున్నారా?
అన్ని తరహా వార్తలు.. కథనాలు...
ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలనుకుంటున్నారా?
మీ కలాలకు పదును పెట్టండి....
విలేకర్లు కావలెను
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com
9391 544 889 call me

## ఇక మోడీతో వాట్సాప్ చేసుకోవచ్చు




**జయభేరి, న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20**

ప్రధాని నరేంద్ర మోదీ వాట్సాప్ ఛానెల్‌లో చేరారు. ఇది ఇన్‌స్టంట్ మెసేజింగ్ ప్లాట్‌ఫారమ్ ద్వారా పరిచయం చేయబడిన కొత్త ఫీచర్. వాట్సప్ ఛానెల్ సహాయంతో.. ప్రజలు వన్‌వే ప్రసార ఛానెల్‌ని ప్రారంభించవచ్చు. దీంతో ఒకేసారి చాలా మందితో కనెక్ట్ అవ్వొచ్చు. ఇప్పుడు మీరు వాట్సాప్‌లో కూడా ప్రధాని మోదీకి సంబంధించిన అప్‌డేట్‌లు, పోస్ట్‌లను చూడవచ్చు. ఈ ఫీచర్ ఎలా పనిచేస్తుందో చూద్దాం.. మరి దీనిపై ప్రధాని ఏం చెప్పారో? ఇక్కడ మనం తెలుసుకుందాం..వాట్సప్ ఛానెల్ అనేది వన్‌వే ప్రసార సాధనం. దీనితో, నిర్వాహకుడు టెక్స్ట్, ఫోటో, వీడియో, స్టిక్కర్, పోల్ ద్వారా ఒకేసారి చాలా మంది వ్యక్తులతో కనెక్ట్ కావచ్చు. మీరు ఈ ఫీచర్‌ని వాట్సప్ కొత్త ట్యాబ్‌లో చూడవచ్చు. వాట్సాప్ ఛానెల్‌లో ప్రధాని మోదీ కూడా పోస్ట్ చేశారు. ప్రధాని మోదీ తన క్యాప్షన్‌లో ఇలా రాసుకున్నారు. వాట్సాప్ సంఘంలో చేరినందుకు థ్రిల్డ్..! మా నిరంతర సంభాషణ ప్రయాణంలో ఇది మరో మెట్టు. కొత్త పార్లమెంటు భవనం చిత్రం ఇక్కడ ఉంది. ఈ పోస్ట్‌లో ప్రధాని మోదీ కొత్త పార్లమెంట్ భవనం చిత్రాన్ని షేర్ చేశారు.

## పసడి పరుగులు



**జయభేరి, ముంబై, సెప్టెంబర్ 20**

ప్రపంచవ్యాప్తంగా పసిడి, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది. బులియన్ మార్కెట్‌లో ధరలు ఒక్కోసారి తగ్గితే.. మరికొన్ని సార్లు పెరుగుతూ వస్తుంటాయి. సాధారణంగా వివాహాలు, శుభకార్యాలు, పండుగల సమయంలో బంగారం, వెండిని మహిళలు ఎక్కువగా కొనుగోలు చేస్తుంటారు. అందుకే అందరి దృష్టి బంగారం, వెండి ధరలపై ఉంటుంది. అయితే, గత కొంతకాలం నుంచి బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు పెరుగులు పెడుతున్నాయి. తాజాగా, బంగారం, వెండి ధరలు మళ్లీ పెరిగాయి. బులియన్ మార్కెట్‌లో బుధవారం ఉదయం వరకు నమోదైన ధరల ప్రకారం.. 22 క్యారెట్ల 10 గ్రా ధర రూ.55,200, 24 క్యారెట్ల 10 గ్రా రూ.60,220 ఉంది. బంగారంపై రూ.170 మేర ధర పెరిగింది. వెండి కిలో ధర రూ.300 మేర పెరిగి రూ.74,800 లకు చేరింది. ఢిల్లీలో 10 గ్రా రూ.55,350, 24 క్యారెట్ల రూ.60,370. ముంబైలో 22 క్యారెట్ల రూ.55,200, 24 క్యారెట్ల రూ.60,220. చెన్నైలో 22 క్యారెట్ల రూ.55,500, 24 క్యారెట్ల రూ.60,550, బెంగళూరులో 22 క్యారెట్ల రూ.55,200, 24 క్యారెట్ల రూ.60,220, కేరళలో 22 క్యారెట్ల రూ.55,200, 24 క్యారెట్ల రూ.60,220, కోల్‌కతాలో 22 క్యారెట్ల రూ.55,200, 24 క్యారెట్ల రూ.60,220. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రా రూ.55,200, 24 క్యారెట్ల రూ.60,220. విజయవాడ, విశాఖపట్నం నగరాల్లో 22 క్యారెట్ల పది గ్రా రూ.55,200, 24 క్యారెట్ల రూ.60,220 కి చేరింది. ఢిల్లీలో వెండి కిలో రూ.74,800. ముంబైలో కిలో వెండి రూ.74,800, చెన్నైలో కిలో వెండి రూ.78,300, బెంగళూరులో రూ.73,250. కేరళలో రూ.74,800, కోల్‌కతాలో రూ.74,800. హైదరాబాద్‌లో వెండి రూ.78,300, విజయవాడలో రూ.78,300, విశాఖపట్నంలో రూ.78,300 లుగా కొనసాగుతోంది.

## కాకతీయలో ర్యాగింగ్ భూతం




**జయభేరి, వరంగల్, సెప్టెంబర్ 20**

ర్యాగింగ్ అనే భూతం ఇప్పటికీ ఎక్కడో ఓ చోట వెంటాడుతూనే ఉంది. అయితే తాజాగా వరంగల్‌లోని కాకతీయ మెడికల్ కాలేజీలో జూనియర్ విద్యార్థి పై ర్యాంగింగ్ కు పాల్పడి పైశాచికానందం పొందిన ఏడుగురు సీనియర్ విద్యార్థులపై వేటు పడింది. వారిపై మట్వాడ పోలీస్ స్టేషన్లో కేసు నమోదయింది. ఆరు గంటల పాటు కీలక సమావేశం నిర్వహించిన యాంటీ ర్యాగింగ్ కమిటీ వారిపై ఎట్టకేలకు వేటు వేస్తూ నిర్ణయం తీసుకుంది. అయితే ఈ సంఘటన 14వ తేదీన జరిగింది. మనోహర్ అనే ఎంబీబీఎస్ సెకండ్ మిగతా 2 లో



ఇందులో ఓబిసిమహిళలకు రిజర్వేషన్ల అంశం వివాదాస్పదం, చర్చకు దారితీస్తోంది. మహిళలకు 33% సీట్ల రిజర్వేషన్ల అంశం గతంలో పార్లమెంట్ లోపల, వెలుపల అనేక ఆవేశ పూరిత చర్చలకు కారణమైంది. 1996 మహిళా రిజర్వేషన్ బిల్లును పరిశీలించిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ నివేదిక ఓబిసిలకు రిజర్వేషన్‌ను కల్పించేందుకు రాజ్యాంగాన్ని సవరించాలని, వారికి రిజర్వేషన్లు కల్పించాలని సిఫార్సు చేసింది. రాజ్యసభ, శాసనమండలిలకు కూడా రిజర్వేషన్లు పొడిగించాలని సిఫారసు చేసింది. ఈ సిఫార్సులు ఏవీ 2010 బిల్లు, తాజా బిల్లులో పొందుపరచబడలేదు. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలలో ఓబిసి లకు రిజర్వేషన్ కల్పించలేదు.

2 లో

# మహిళా బిల్లుపై లోకసభలో రచ్చ.. రచ్చ



కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీపై బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే సంచలన ఆరోపణలు చేశారు. 2011లో మహిళా రిజర్వేషన్ బిల్లుపై లోక్‌సభలో చోటుచేసుకున్న ఘటనపై సోనియా గాంధీపై బీజేపీ ఎంపీ సంచలన ఆరోపణలు చేశారు. 2012లో అప్పటి యూపీఏ ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లును లోక్‌సభకు తీసుకొచ్చినప్పుడు కాంగ్రెస్ ఎంపీలు తమ మిత్రపక్షాలనే ఢీకొన్న విషయాన్ని గుర్తుచేశారు. వి నారాయణ స్వామి ప్రమోషన్ కోటాపై బిల్లు పెడుతున్న సమయంలో సమాజ్ వాదీ ఎంపీ యశ్వీర్ సింగ్, అతని చేతి నుంచి బిల్లును లాక్కొనిచించేశాడు. మీరు నియంత కాదు, రాణి కాదు, మీరు హింసను ఆశ్రయించలేరు అని అప్పుడు సోనియా గాంధీకి చెప్పినట్లు బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే అన్నారు. ఆ సమయంలో బీజేపీ అక్కడ లేకపోతే సమాజ్ వాదీ పార్టీ ఎంపీలు ఉండేవారు కాదని, కాంగ్రెస్ ఆ ఎంపీలు అందరినీ చంపేందుకు ప్రయత్నించారని నిషికాంత్ దూబే ఆరోపించారు. ఈ బిల్లులో ఓబీసీలను కూడా చేర్చాలని కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ డిమాండ్ చేశారు. 33 శాతం కోటాలో ఇతర వెనుక బడిన వర్గాల మహిళలను కూడా చేర్చాలని అన్నారు. ప్రతిపక్షం నుంచి తొలుతగా సోనియా మాట్లాడారు. ఈ బిల్లు పట్ల తాము ఎంతో సంతోషంగా ఉన్నామని, అలాగే కన్సర్నడ్ గా కూడా ఉన్నామని అన్నారు. భారత మహిళలు రాజకీయ అవకాశాల కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తూనే ఉన్నారు, ఇప్పుడు ఇంకా మరికొన్ని సంవత్సరాలు ఎదురుచూడమని అడుగుతున్నారు. ఇంకా ఎన్ని సంవత్సరాలు? అని ప్రశ్నించారు. దీనిని వెంటనే అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.ఈ బిల్లుకు తనకు ఎంతో ఎమోషనల్ అని, తన భర్త రాజీవ్ గాంధీ లోకల్ బాడీస్‌లో రిజర్వేషన్లు ప్రారంభించారని సోనియా గాంధీ ఈ సందర్భంగా గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ నారీ శక్తి వందన్ అభియాన్ 2023 బిల్లుకు మద్దతిస్తుందని స్పష్టంచేశారు.



## ఇక బ్రహ్మణీ.. అన్నీ తానై

**జయభేరి, రాజమండ్రి, సెప్టెంబర్ 20**

నారా బ్రాహ్మణి.. తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు కోడలు, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ భార్య, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కుమార్తె. ఇప్పటి వరకూ ఆమె రాజకీయ యవనికపై కనిపించలేదు. వినిపించలేదు. కుటుంబ వ్యాపారం చూసుకుంటున్నారు. అయితే తెలుగుదేశం పార్టీకి ఆమె ఒక నాయకురాలిగా ఆవిర్భవించారు. సంక్షోభం నుంచి నేతలు పుట్టుకొస్తారు అన్న నానుడికి నిలువెత్తు సాక్ష్యంగా ఇప్పుడు నారా బ్రాహ్మణి తెలుగుదేశం నాయకురాలిగా ఆవిష్కృతమయ్యారు. తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడిని జగన్ సర్కార్ స్కిల్ స్కాం పేర నిబంధనలను తుంగలో తొక్కి అరెస్టు చేసిన సమయంలో అప్పటి వరకూ ప్రణాళికా బద్ధంగా ఎన్నికలకు సమాయత్తమౌతున్న తెలుగుదేశం పార్టీలో ఒక కుదుపు ఏర్పడింది. జిల్లాల పర్యటనల్లో ఉన్న చంద్రబాబు రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో ఉన్నారు. యువగళం పాదయాత్రలో ఉన్న నారా లోకేష్ పాదయాత్రకు తాత్కాలిక విరామం ఇచ్చి.. తండ్రి అరెస్టుకు వ్యతిరేకంగా జాతీయ స్థాయిలో మద్దతు కూడగట్టే పనిలో హస్తినలో ఉన్నారు. మిగిలిన నేతలంతా.. చంద్రబాబు అరెస్టునకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనల్లో ఎక్కడికక్కడ బిజీగా ఉన్నారు.ఈ పరిస్థితుల్లో ఇప్పటి వరకూ రాజకీయాల ఊసే ఎత్తని నారా బ్రహ్మణి ధైర్యంగా నేనున్నానంటూ ముందుకు వచ్చారు. భర్త ఢిల్లీలో ఉంటే.. తాను జనంలోకి వస్తానంటూ ముందుకు వచ్చారు. ఒక్క మీడియా సమావేశంతో ఆమె రాష్ట్రంలోనే కాదు, జాతీయ స్థాయిలో అందరి అట్రాక్షన్ ను తన వైపునకు తిప్పుకున్నారు. మీడియా ప్రతినిథుల ప్రశ్నలకు నదురూబెదురూ లేకుండా ఆమె ఇచ్చిన సమాధానాలు అందరికీ ఆకట్టుకున్నాయి. స్పష్టమైన అవగాహనతో జగన్ సర్కార్ తీరును ఎండగట్టిన తీరు బ్రాహ్మణిలోని నాయకత్వ పటిమను ఎత్తి చూపింది. తెలుగుదేశం అధినేత చంద్రబాబును అరెస్టు చేయడంలోని ఔచిత్యాన్ని ఆమె ప్రశ్నించిన తీరు మహామహా రాజకీయ నాయకులనే అబ్బురపరిచింది. భర్త అరెస్టుతో దిగాలు పడిన అత్తగారు భువనేశ్వరికి ఒక పక్క ధైర్యం చెబుతూనే.. మొత్తం పార్టీ శ్రేణులకు కూడా మిగతా 2 లో

## ఇచ్చిందెవరు.. తెచ్చిందెవరు



2 లో




## పర్యాటక రంగంపై సర్కార్ దృష్టి

2 లో

ప్రభాత జయభేరి
jayabheridaily.com

▶▶ మొదటిపేజీ తరువాయి

## కాకతీయలో ర్యాగింగ్ భూతం

ఈయర్ విద్యార్థిపై పది మంది సీనియర్ విద్యార్థులు దాడి చేశారు. హాస్టల్ గదిలోకి తీసుకెళ్ళి విచక్షణా రహితంగా కొట్టారు. ఓ సీనియర్ విద్యార్థి బర్త్‌డే వేడుకల అనంతరం ఈ ఘటన జరిగడం కలకలం రేపింది. ఇక తీవ్ర గాయాల పాలైన మనోహర్‌ను వెంటనే ఎంజీఎం ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందించారు.అయితే తనపై దాడి చేసిన వారిపై మనోహర్ మట్వాడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. అదే సమయంలో యూజీసీ కూడా ఫిర్యాదు చేశాడు. తనను పదిమందికి పైగా సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ చేసి విచక్షణారహితంగా కొట్టారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నాడుయ. బాధిత విద్యార్థి ఫిర్యాదు మేరకు మత్వాడ పోలీస్ స్టేషన్లో ఏడుగురు మెడికోలపై కేసు నమోదు చేశారు. అయితే ప్రాథమిక విచారణలో ర్యాగింగ్ జరిగిందని గుర్తించారు. జూనియర్ విద్యార్థిని ఉద్దేశపూర్వకంగానే హాస్టల్ గదిలోకి తీసుకెళ్లి ర్యాగింగ్ చేయడంతో పాటు విచక్షణారకంగా కొట్టారని నిర్ధారణకు వచ్చారు. అయితే ఈ క్రమంలోనే కేఎంసి ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ దాస్ నేతృత్వంలో ఈరోజు యాంటీ ర్యాగింగ్ కమిటీ కీలక భేటీ జరిగింది.మొత్తం 13 మంది సభ్యులు పాల్గొన్న ఈ సమావేశంలో సీనియర్ జూనియర్ విద్యార్థులను విచారించారు బాధ్యత విద్యార్థి తల్లిదండ్రులకు కూడా విచారించారు. 6 గంటల పాటు చర్చించిన అనంతరం యాంటీ ర్యాగింగ్ కమిటీ డిసిప్లినరీ యాక్షన్ తీసుకుంది. ర్యాగింగ్ జరిగిందని నిర్ధారణకు వచ్చిన ఈ కమిటీ ర్యాగింగ్ కు పాల్పడిన ఏడుగురు విద్యార్థులను మూడు నెలల పాటు అకాడమిక్ నుండి సస్పండ్ చేయడంతో పాటు సంవత్సరం పాటు హాస్టల్ నుండి సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు కేఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ దాస్ తెలిపారు. అంతేకాదు ఈ ఘటనలో పాల్గొన్న మరో 20 మంది విద్యార్థులకు నోటీసులు అందించారు. పోలీసుల విచారణ కొనసాగుతుందని.. అయితే ఈ విచారణలో వారి పాత్ర నిర్ధారణ అయితే వారిపై కూడా చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.



## ఇక బ్రహ్మణీ.. అన్నీ తానై

ఆందోళన వద్దు నేనున్నానన్న భరోసా ఇచ్చారు. తెలుగుదేశం అధినేత, మాజీ సీఎం చంద్రబాబు అరెస్టు తర్వాత, ఆయన కుమారుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్‌ను కూడా అరెస్టు చేస్తారన్న ప్రచారం జరుగుతోంది.హస్తిన నుంచి రాజమహేంద్రవరం చేరుకోగానే లోకేష్‌ను కూడా అరెస్టు చేసి.. తెలుగుదేశం ధైర్యాన్ని, స్థైర్యాన్నీ నిర్వీర్యం చేసే లక్ష్యంతో జగన్ సర్కార్ పావులు కదుపుతోందన్న వార్తల నేపథ్యంలో నారా బ్రాహ్మణి ముందుకు వచ్చారు. తన భర్తనూ అరెస్టు చేయవచ్చు.. ఇంకా ఇతర నాయకులను కూడా అరెస్టు చేసినా చేస్తారు. అయినా తెలుగుదేశం బెదరదు, అదరదు అంటూ నినదించారు.ఒక వైపు లోకేష్ ఢిల్లీలో న్యాయకోవిదులతోపాటు, జాతీయ మీడియా ప్రతినిధులుతో వరస భేటీలు అవుతున్నారు. జాతీయ మీడియాలో లోకేష్ లైవ్ టాక్ షోలు, ఇంటర్వ్యూలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. జాతీయ స్థాయిలో బాబు అరెస్టుకు వ్యతిరేకంగా పార్టీలకు అతీతంగా వెల్లువెత్తుతున్న నిరసనలు, జాతీయ మీడియాలో జగన్ సర్కార్ అడ్డగోలు, అరాచక విధానాలను లోకేష్ ఎండగడుతున్న తీరు కేంద్రంపై కూడా చంద్రబాబు అరెస్టుపై స్పందించక తప్పని ఒత్తిడిని రోజురోజుకూ పెంచుతోంది. ఇక మరో వైపు చంద్రబాబు అరెస్టును వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. మొత్తంగా చూస్తే చంద్రబాబు అరెస్టుకు వ్యతిరేకంగా దేశం మొత్తం నిరసన గళం వినిపిస్తున్నది. ఇదంతా ఒకెత్తు అయితే.. నారా బ్రాహ్మణి చంద్రబాబు అరెస్టును వ్యతిరేకిస్తూ.. పార్టీ శ్రేణులకు ధైర్యాన్నిస్తూ రాజకీయ యవనికపై అడుగుపెట్టడం తెలుగుదేశం పార్టీకి కొండంత బలాన్ని ఇచ్చిందని చెప్పవచ్చు. తెలుగుదేశం పార్టీకి గత కొంత కాలంగా జూనియర్ ఎన్టీఆర్ దూరంగా ఉంటున్నారన్న వార్తలు.. ఎంత కాదనుకున్నా ఆ పార్టీకి ఒకింత ఇబ్బందికరంగా పరిణమించాయి. జూనియర్ ఎన్టీఆర్ వినా మొత్తం నందమూరి కుటుంబం అంతా తెలుగుదేశం పార్టీతోనే ఉన్నప్పటికీ.. పురంధేశ్వరి ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా ఉన్నారు అది వేరే సంగతి. కానీ జూనియర్ ఎన్టీఆర్ దూరం మాత్రం ఎలా చూసినా తెలుగుదేశం పార్టీ జవాబు చెప్పుకోవలసిన అంశంగా ఇంత కాలం.. అంటే నారా బ్రాహ్మణి మీడియా ముందుకు వచ్చే వరకూ ఉంటూ వచ్చింది. ఆమె రాజకీయ అరంగేట్రం.. రాజమహేంద్రవరంలో మీడియా సమావేశంతో ఘనంగా చేశారు. ఎన్టీఆర్ వారసత్వం మొత్తం తెలుగుదేశం పార్టీతోనే ఉందన్న సంకేతాన్ని ఇచ్చారు. ఎందుకంటే ఆమె వైఫ్ ఆఫ్ లోకేష్ మాత్రమే కాదు.. డాటరాఫ్ నందమూరి బాలకృష్ణ. ఇంత కాలం హెరిటేజ్ వ్యవహారాలు చూసుకునే యువ వ్యాపార వేత్తగా మాత్రమే అందరికీ తెలిసిన బ్రాహ్మణి.. రాజమహేంద్రవరంలో మీడియా ఎదుట స్కిల్ స్కామ్ పేరుతో జగన్ సర్కార్ ఎంత అడ్డగోలుగా, ఎంత అప్రజాస్వామికంగా తన మామ, పార్టీ అధినేత చంద్రబాబును అరెస్టు చేసిందో వివరించిన తీరు.. పొలిటికల్ గా ఆమె పరిణితికి అద్దం పట్టాయి. తన మీడియా సమావేశంలో ఆమె ఎక్కడా ఏపీ సీఎం జగన్ పేరెత్తలేదు. పూర్తిగా చంద్రబాబుపై బనాయించిన కేసులు, వాటి డొల్లతనం, అరెస్టు వెనుక ప్రస్ఫుటంగా కనిపిస్తున్న కక్ష సాధింపు ధోరణి వంటి అంశాలకే పరిమితమై ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టిన తీరు బ్రాహ్మణిలోని నాయకురాలిని ప్రపంచానికి చాటింది. ఉన్నత విద్యావంతురాలైన బ్రహ్మణి విద్యాభ్యాసం మొత్తం ఇంగ్లీషు మీడియం అయినా ఆమె తెలుగు ఉచ్ఛారణ స్పష్టంగా ఉంది. మీడియా ప్రశ్నలకు బదులీయడంలో ఎక్కడా తడబాటు కనిపించలేదు. తొట్రుపాటు కనిపించలేదు. తన భర్త లోకేష్‌ను కూడా అరెస్టు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఆయనను కూడా అరెస్టు చేసే అవకాశాలున్నాయనీ, అయినా తామేమీ భయపడేది లేదనీ చాటిన బ్రహ్మణి.. ఒక దుర్మార్గ పాలనకు వ్యతిరేకంగా పోరాడుతున్న తెలుగుదేశం పార్టీకి తెలుగుప్రజలంతా అండగా ఉండాలంటూ ఇచ్చిన పిలుపు నేరుగా ప్రజల మనస్సులలో నాటుకుంది.ఆమె ఒక్క పిలుపుతో రాష్ట్రంలో మహిళాలోకం ఒక ప్రభంజనంలా కదిలారనడానికి రాజమహేంద్రవరంలో బ్రాహ్మణి, భువనేశ్వరి పాల్గొన్న కొవ్వొత్తుల ప్రదర్శన అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా మహిళలే సారథులుగా నిరసన ప్రదర్శనలు హోరెత్తుతున్నాయి. అన్ని వర్గాల ప్రజలూ భయం వీడి రోడ్లెక్కి బాబుకు మద్దతుగా ఆందోళన బాట పట్టారు. ఇక నెటిజన్లు అయితే నందమూరి తారకరామారావు నిజమైన వారసురాలు బ్రాహ్మణియే అంటూ సామాజిక మాధ్యమంలో పెద్ద ఎత్తున కామెంట్లు పెడుతున్నారు. మొత్తం మీద నారా బ్రాహ్మణి నందమూరి, నారా కుటుంబాల నుంచి వచ్చిన మరో సమర్ధవంతమైన, ప్రతిభామంతమైన నాయకురాలిగా జనం మనస్సుల్లో చెరగని ముద్ర వేసుకున్నారనడంలో సందేహం లేదని పరిశీలకులు సైతం విశ్లేషిస్తున్నారు.



**సూర్య చంద్ర యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మల్లాపూర్ లో నిర్వహించిన గణేశ్ ఉత్సవాలాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ నియోజకవర్గ BRS పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పోరేటర్ దేవేందర్ రెడ్డి, నెమలి రవి, శ్రవణ్, అనిల్, చింటు తదితరులు పాల్గొన్నారు.**

**- జయభేరి, ఉప్పల్**

## మహిళా బిల్లుపై లోకసభలో రచ్చ.. రచ్చ

**జయభేరి, న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20**

కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీపై బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబె సంచలన ఆరోపణలు చేశారు. 2011లో మహిళా రిజర్వేషన్ బిల్లుపై లోక్‌సభలో చోటుచేసుకున్న ఘటనపై సోనియా గాంధీపై బీజేపీ ఎంపీ సంచలన ఆరోపణలు చేశారు. 2012లో అప్పటి యూపీఏ ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లును లోక్‌సభకు తీసుకొచ్చినప్పుడు కాంగ్రెస్ ఎంపీలు తమ మిత్రపక్షాలనే ఢీకొన్న విషయాన్ని గుర్తుచేశారు. వి నారాయణ స్వామి ప్రమోషన్ కోటాపై బిల్లు పెడుతున్న సమయంలో సమాజ్ వాదీ ఎంపీ యశ్వీర్ సింగ్, అతని చేతి నుంచి బిల్లును లాక్కొని చించేశాడు. ఇదే సమయంలో సోనియా గాంధీ యశ్వీర్ సింగ్ కాలర్ పట్టుకునేందుకు ప్రయత్నించారని దూబె గుర్తు చేశారు. మీరు నియంత కాదు, రాణి కాదు, మీరు హింసను ఆశ్రయించలేరు అని అప్పుడు సోనియా గాంధీకి చెప్పినట్లు బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబె అన్నారు. ఆ సమయంలో బీజేపీ అక్కడ లేకపోతే సమాజ్ వాదీ పార్టీ ఎంపీలు ఉండేవారు కాదని, కాంగ్రెస్ ఆ ఎంపీలు అందరినీ చంపేందుకు ప్రయత్నించారని నిషికాంత్ దూబె ఆరోపించారు. ఈ బిల్లులో ఓబీసీలను కూడా చేర్చాలని కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ డిమాండ్ చేశారు. 33 శాతం కోటాలో ఇతర వెనుక బడిన వర్గాల మహిళలను కూడా చేర్చాలని అన్నారు. ప్రతిపక్షం నుంచి తొలుతగా సోనియా మాట్లాడారు. ఈ బిల్లు పట్ల తాము ఎంతో సంతోషంగా ఉన్నామని, అలాగే కన్సర్న్డ్ గా కూడా ఉన్నామని అన్నారు. భారత మహిళలు రాజకీయ అవకాశాల కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తూనే ఉన్నారు, ఇప్పుడు ఇంకా మరికొన్ని సంవత్సరాలు ఎదురుచూడమని అడుగుతున్నారు. ఇంకా ఎన్ని సంవత్సరాలు? అని ప్రశ్నించారు. దీనిని వెంటనే అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.ఈ బిల్లుకు తనకు ఎంతో ఎమోషనల్ అని, తన భర్త రాజీవ్ గాంధీ లోకల్ బాడీస్‌లో రిజర్వేషన్లు ప్రారంభించారని సోనియా గాంధీ ఈ సందర్భంగా గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ నారీ శక్తి వందన్ అభియాన్ 2023 బిల్లుకు మద్దతిస్తుందని స్పష్టంచేశారు. అయితే ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు సబ్ కోటా ద్వారా దీనిని వెంటనే అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. దీని అమలులో ఆలస్యం చేయడం భారత మహిళలకు అన్యాయం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టడంపై దేశవ్యాప్తంగా హర్షం వ్యక్తం అవుతోంది. దశాబ్దాలుగా పెండింగ్ ఉన్న ఈ బిల్లుకు మోక్షం లభించినట్లైంది. అయితే ఇందులో OBC మహిళలకు రిజర్వేషన్ల అంశం వివాదాస్పదం, చర్చకు దారితీస్తోంది. మహిళలకు 33% సీట్ల రిజర్వేషన్ల అంశం గతంలో పార్లమెంట్ లోపల, వెలుపల అనేక ఆవేశ పూరిత చర్చలకు కారణమైంది. 1996 మహిళా రిజర్వేషన్ బిల్లును పరిశీలించిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ నివేదిక OBCలకు రిజర్వేషన్‌ను కల్పించేందుకు రాజ్యాంగాన్ని సవరించాలని, వారికి రిజర్వేషన్లు కల్పించాలని సిఫార్సు చేసింది. రాజ్యసభ, శాసనమండలిలకు కూడా రిజర్వేషన్లు పొడిగించాలని సిఫారసు చేసింది. ఈ సిఫార్సులు ఏవీ 2010 బిల్లు, తాజా బిల్లులో పొందుపరచబడలేదు. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలలో OBC లకు రిజర్వేషన్ కల్పించలేదు




**సోనియాకు కౌంటర్**

మహిళా రిజర్వేషన్ బిల్‌పై పార్లమెంట్‌లో మాటల యుద్ధం కొనసాగుతోంది. మహిళా ఎంపీల ప్రసంగాలతో సభలు దద్దరిల్లిపోయాయి. ముందుగా కాంగ్రెస్ సీనియర్ నేత సోనియా గాంధీ చర్చ మొదలు పెట్టారు. ఆ తరవాత వరసగా డీఎమ్‌కే ఎంపీ కనిమొళి, ఎన్‌సీపీ నేత సుప్రియా సూలే మాట్లాడారు. మోదీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. మహిళా రెజ్లర్లు అన్ని నెలల పాటు ఆందోళనలు చేస్తే ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు. ఇదంతా కేవలం ఎన్నికల గిమ్మిక్కు అంటూ మండిపడ్డారు. దీనికి దీటుగానే బదులిచ్చారు కేంద్రమంత్రి స్మృతి ఇరానీ. మోదీ ప్రభుత్వం మహిళలను లెక్కలోకి తీసుకుందని, గత ప్రభుత్వాలు మాత్రం మహిళల్ని లెక్క చేయలేదని తేల్చి చెప్పారు. ఈ బిల్‌కి సంపూర్ణ మద్దతు నిస్తామని వెల్లడించిన సోనియా గాంధీ...ఓబీసీ వర్గానికి చెందిన మహిళలకు సబ్‌కోటా ఇవ్వాలని కోరారు. వంటింటికే పరిమితమైన మహిళలు ఇప్పుడు అన్ని రంగాల్లోనూ పోటీ పడుతున్నారని అన్నారు సోనియా. దేశ స్వాతంత్ర్యోద్యమం నుంచి మహిళల పాత్ర ఎంతో ఉందని చెప్పారు. 2010లోనే తాము రాజ్యసభలో ఈ బిల్ ప్రవేశపెట్టినట్టు గుర్తుచేశారు. అప్పట్లో కొందరు ఈ బిల్‌ని అడ్డుకున్నారని, అందుకే అమల్లోకి తీసుకురాలేకపోయామని స్పష్టం చేశారు. అప్పట్లో రాజ్యసభలో ఈ బిల్ పాస్ అయినప్పటికీ లోక్‌సభలో పాస్ కాలేదు. సమాజ్‌వాదీ పార్టీ, రాష్ట్రీయ జనతా దళ్ అడ్డుకోవడం వల్ల ఈ ప్రక్రియ పూర్తి కాలేదు. అయితే...2029 వరకూ మహిళలకు ఈ బిల్ వల్ల ఎలాంటి ప్రయోజనాలు ఉండవని తేల్చి చెప్పారు సోనియా గాంధీ. ఇది అమలు చేయాలంటే నియోజకవర్గాల పునర్విభజన చేయాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. మహిళలు ఎన్నాళ్లు వేచి చూడాలో ప్రభుత్వం స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. డీఎమ్‌కే ఎంపీ కనిమొళి కూడా బిల్‌పై మాట్లాడారు. మహిళలను నమస్కరించాలని పూజించాలని చెప్పడం ఆపేయాలని, వాళ్లకు సమానత్వం ఇవ్వడం కన్నా గౌరవం ఇంకేమీ ఉండదని తేల్చిచెప్పారు. తమను తల్లిగా, చెల్లిగా, భార్యగా గౌరవించాల్సిన అవసరం లేదని, మగాళ్లతో సమానంగా చూస్తే చాలని అన్నారు. అసలు ఏ ప్రాతిపదికన ఈ బిల్ తీసుకొస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. కేవలం ఎన్నికల కోసం బీజేపీ చేస్తున్న స్టంట్ అని మండి పడ్డారు. ఈ బిల్‌ని రహస్యంగా ఉంచాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. "మహిళలు ఇంట్లో వంట చేసుకుంటే ఇంకెవరో వచ్చి దేశాన్ని నడిపిస్తారు" అనే భావజాలంతో బీజేపీ పని చేస్తోందని అన్నారు ఎన్‌సీపీ ఎంపీ సుప్రియా సూలే. అయితే..ఈ వ్యాఖ్యలపై కేంద్రమంత్రి స్మృతి ఇరానీ గట్టిగానే స్పందించారు. సోనియా గాంధీ పేరు ఎత్తకుండానే విమర్శలు చేశారు. 2010లో బిల్ తీసుకొచ్చిన వాళ్లు దాన్ని ఎందుకు పాస్ చేయలేకపోయారని ప్రశ్నించారు. ఇప్పుడు మాత్రం "ఇది మా బిల్" అని చెప్పుకుంటున్నారని మండి పడ్డారు. మతపరమైన కోటాలు అడుగుతూ కాంగ్రెస్ దేశాన్నితప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా మహిళా రిజర్వేషన్ బిల్‌పై ఎన్నో వాదోపవాదాలు జరిగాయి.

## పర్యాటక రంగంపై సర్కార్ దృష్టి

**జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 20**

వైపు ఐటీ, మరోవైపు ఫార్మా రంగాల్లో దూసుకుపోతున్న మహా నగరం హైదరాబాద్ పర్యాటక రంగంలోనూ దూసుకుపోతోంది. నిజానికి ఐటీ, ఫార్మా రంగానికి కంటే ముందే హైదరాబాద్ పర్యాటక రంగంలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. ఎన్నో చారిత్రక కట్టడాలకు నెలవుగా ఉన్న హైదరాబాద్‌కు ప్రపంచవ్యాప్తంగా ఉన్న టూరిస్టులు వస్తుంటారు. ఇక హైదరాబాద్ ఖ్యాతిని మరింత పెంచుతూ హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ ఎన్నో సుందర నిర్మాణాలను చేపడుతోంది. ఓవైపు ట్రాఫిక్ సమస్యను తగ్గించడానికి ఫ్లైఓవర్లు, స్కైవేలు నిర్మిస్తూనే మరోవైపు సుందరీకరణ పనులకు సైతం హెచ్ఎండీఏ పెద్ద పీట వేస్తోంది.ఈ క్రమంలోనే తాజాగా హైదరాబాద్‌కు తలమానికంగా నిలిచేలా మరో అద్భుత నిర్మాణాన్ని చేపట్టింది. హుస్సేన్ సాగర్‌కు సమీపంలో ఉన్న జలవిహార్‌కు దగ్గరల్లో లేక్ ఫ్రంట్ పార్క్‌ను నిర్మించారు. ప్రస్తుతం నిర్మాణం పూర్తి చేసుకున్న ఈ లేక్ ఫ్రంట్ పార్క్ త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి రానుంది. ఈ విషయాన్ని ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. 'హుస్సేన్ సాగర్‌కు సమీపంలో, హైదరాబాద్ నడిబొడ్డున మరో అద్భుత కట్టడం అందుబాటులోకి వచ్చింది. హుస్సేన్ సాగర్‌కు సరికొత్త అందం చేరబోతోందని అన్నారు. నగర ప్రజలు అందమైన బోర్డ్ వాక్‌ని సందర్శించి ఆనందిస్తారని ఆశిస్తున్నట్లు కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఓవైపు ట్రాఫిక్ జంఝాటాన్ని తగ్గించేందుకు ఫ్లైఓవర్లు, స్కైవేలు, అండర్‌పాస్‌లు నిర్మిస్తూనే మరోవైపు నగర సుందరీకరణ పనులు,



ఆహ్లాదాన్ని కలిగించే పార్కుల నిర్మాణం, పర్యాటక ప్రాంతాలను హెచ్ఎండీఏ అభివృద్ధి చేస్తోంది. జలవిహార్ కు సమీపంలో 10 ఎకరాల్లో హెచ్ఎండీఏ లేక్ ఫ్రంట్ పార్క్ ను నిర్మించింది హెచ్ఎండీఏ. ఈ పార్క్ నిర్మాణాన్ని హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించింది. రూ. 15 కోట్లతో చేపట్టిన ఈ నిర్మాణంలో అండర్‌పాస్‌లు, స్కైవేలు, సీటింగ్ తో కూడిన వాటర్ ఛానల్స్, లేక్ వంటి అద్భుత నిర్మాణాలు ఉన్నాయి. పార్కులో ఆకట్టుకునేలా ఏర్పాటు చేసిన లైటింగ్ అదనపు ఆకర్షణ. పార్కులో పిల్లల కోసం ఆటస్థలాలతో పాటు పెర్గోలాస్ ఏర్పాటు చేశారు. ముంబైకి చెందిన ల్యాండ్ స్కేప్ ఆర్కిటెక్ట్ కిషోర్ డి ప్రదాన్ ఈ పార్కు అభివృద్ధి, సుందరీకరణ పనులు చేపట్టారు. జలవిహార్‌కు సమీపంలో 10 ఎకరాల్లో హెచ్ఎండీఏ లేట్ ఫ్రంట్ పార్క్‌ను నిర్మించింది. త్వరలోనే ఈ పార్క్‌ను ప్రారంభించనున్నాము. ఇదిలా ఉంటే ఈ ఫ్రంట్ పార్క్ నిర్మాణాన్ని హెచ్ఎండీఏ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. రూ. 15 కోట్లతో చేపట్టిన ఈ నిర్మాణంలో అండర్‌పాస్‌లు, స్కైవేలు, సీటింగ్‌తో కూడిన వాటర్ ఛానల్స్, లేక్ వంటి అద్భుత నిర్మాణాలు ఉన్నాయి. మధ్యలో చిన్నపిల్లలకు ఆటవిడుపు కోసం పార్క్‌ను కూడా నిర్మించారు.

ఇదిలా ఉంటే.. ఈ నిర్మాణం వల్ల 35 పక్షి జాతులకు భంగం వాటిల్లుతుందని పర్యావరణవేత్తల పిటిషన్ నేపథ్యంలో గతంలో సుప్రీం కోర్టు లేక్ ఫ్రంట్ నిర్మాణంపై ఆంక్షలు విధించింది. జీవ వైవిధ్యానికి విఘాతం కలిగించే విధంగా హుస్సేన్ సాగర్ చుట్టూ ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకూడదని సుప్రీం కోర్టు గతంలోనే స్పష్టం చేసింది. అయితే జీవవైవిధ్యానికి ఎలాంటి నష్టం జరగకుండానే ఈ నిర్మాణం చేపడుతున్నట్లు హెచ్ఎండీఏ కోర్టుకు తెలిపింది. ఇలా పలు సార్లు వాదనలు ముగిసిన తర్వాత ఎట్టకేలకు లేక్ ఫ్రంట్ నిర్మాణం పూర్తయి ప్రస్తుతం ప్రజలకు అందుబాటులోకి వచ్చింది.

## రైతులకు నూతన రుణాల పంపిణీ సకాలంలో పూర్తి చేయాలి

**జయభేరి, జయశంకర్ భూపాలపల్లి**

జిల్లాలో లక్ష రూపాయల రుణమాఫీ జరిగిన రైతులందరికీ ప్రణాళికా బద్ధంగా నూతన రుణాలు పంపిణీ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. బుధవారం ప్రగతి భవన్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా బ్యాంకర్లతోడి.సి.సి, డి.ఎల్.ఆర్.సి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతులకు లక్ష రూపాయల పంట రుణమాఫీ పథకాన్ని అమలు చేస్తుందని, రుణమాఫీ జరిగిన ప్రతి రైతుకు అర్హత మేరకు నూతన రుణాలు పంపిణీ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. మన జిల్లాలో ఇప్పటివరకు 37 వేల 910 మంది రైతులకు 211 కోట్ల 92 లక్షల రూపాయల రుణమాఫీ సొమ్ము వారి రుణ ఖాతాలలో ప్రభుత్వం జమ చేసిందని, జిల్లాలోని 3 వేల 795 మంది రైతుల రుణ ఖాతాలు క్లోజ్ అయినందున రుణమాఫీ సొమ్ము ప్రభుత్వం విడుదల చేసినప్పటికీ జమ చేయలేకపోయామని, ఆధార్ నెంబర్ ఆధారంగా 3 వేల 617 మంది రైతుల రైతు బంధు ఖాతా వివరాలు సేకరించి, అందులో రుణమాఫీ సొమ్ము జమ చేస్తామని కలెక్టర్ తెలిపారు.

జిల్లాలో దాదాపు 178 మంది రైతుల బ్యాంకు ఖాతా వివరాలు లభించడం లేదని, సదరు రైతుల వివరాలు మండలాల వారీగా వ్యవసాయ అధికారులకు అందించామని, వ్యవసాయ విస్తరణ అధికారులచే క్షేత్రస్థాయిలో పరిశీలించి సదరు రైతుల బ్యాంకు ఖాతా వివరాలు సేకరించి త్వరితగతిన లీడ్ బ్యాంక్ మేనేజర్ ద్వారా బ్యాంకర్లకు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేయడంతో పాటు రుణమాఫీ జరిగిన ప్రతి రైతుకు నూతన రుణాలు పంపిణీపై సైతం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, సెప్టెంబర్ చివరి నాటికి రుణమాఫీ జరిగిన రైతులందరికీ నూతన రుణాలు పంపిణీ జరిగే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

సెప్టెంబర్ 11 నాటికి 1242 స్వశక్తి సంఘాలకు రూ.87 కోట్లు, మెప్మా కింద 125 స్వశక్తి సంఘాలకు దాదాపు రూ.7 కోట్ల 99 లక్షలు రుణాలు అందించామని అధికారులు తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఉన్న లక్ష్యాల్లో 41 శాతం పూర్తయిందని, పెండింగ్ లో ఉన్న రుణాల ప్రతిపాదనలు సైతం బ్యాంకర్లకు అందించి త్వరగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామీణ ప్రాంతంలో బ్యాంకర్లకు అందాల్సిన గ్రూపు వివరాలు వెంటనే అందజేసేలా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పట్టణాలలో సైతం మెప్మా బృందాల వివరాలు బ్యాంకులకు అందించి రుణాలు మంజూరి జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు.

జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో 604 స్వశక్తి సంఘాలు రూ.3.53 కోట్ల ఎన్ పీ.ఏ ఉందని అధికారులు వివరించారు. జిల్లాలో రుణాల రికవరీ పై శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. యువతకు ఉపాధి అందించే విషయంలో అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు. ఎస్సీ కార్పొరేషన్ , కార్పొరేషన్ కు సంబంధించి యూనిట్లు గ్రౌండ్ చేయని పక్షంలో ప్రభుత్వం విడుదల చేసిన సంబంధిత సబ్సిడీ సొమ్ము తిరిగి ప్రభుత్వానికి అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు. అనంతరం 202324 వార్షిక ఋణ ప్రణాళిక పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ తిరుపతి, వివిధ బ్యాంకు మేనేజర్లు, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిందెవరు.. తెచ్చిందెవరు

**జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 20**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముంగిటకు వచ్చిన వేళ.. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల మధ్య ఒక పాత పంచాయతీ సరికొత్తగా తెరమీదకు వచ్చింది. తెలంగాణ ఆవిర్భావానికి కారణం మేమంటే మేమంటూ మూడు పార్టీలూ తెలంగాణ క్రెడిట్‌ను, సెంటిమెంటును తమ ఖాతాలో వేసుకోవాలన్న విశ్వ ప్రయత్నం చేస్తున్నాయి. అయితే 2014లో తెలంగాణ ఆవిర్భావానికి అప్పటి తెరాస, ఇప్పటి బీఆర్ఎస్ ఉద్యమమే కాకుండా, తెలంగాణ ఇవ్వాలన్న అప్పటి కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ నిర్ణయం, ఆ నిర్ణయానికి సంపూర్ణ మద్దతు ఇచ్చిన బీజేపీ మూడూ కారణమేనని పరిశీలకులు చెబుతున్నారు. అన్నిటికీ మించి తెలంగాణలో ఉవ్వెత్తున ఎగసిన ప్రత్యేక రాష్ట్ర సెంటిమెంట్, పార్టీలకు అతీతంగా తెలంగాణ ప్రాంతా రాజకీయ నాయకులంతా తెలంగాణకోసం నిలబడటం కారణంగానే కాంగ్రెస్ అయినా, బీఆర్ఎస్(అప్పట్లో టీఆర్ఎస్) అయినా, బీజేపీ అయినా మరెవరైనా సరే తెలంగాణ నినాదం ఎత్తుకోకుంటే రాజకీయంగా ఉనికినే కోల్పోయే పరిస్థితి ఏర్పడింది కనుకనే తెలంగాణ సాకారమైందన్నది మాత్రం వాస్తవం. అయితే తెలంగాణ ఆవిర్భావం తరువాత జరిగిన తొలి ఎన్నికలలో తెలంగాణ ఉద్యమ సారథి కేసీఆర్ నేతృత్వంలోని టీఆర్ఎస్ (ఇప్పుడు బీఆర్ఎస్) అత్యధిక స్థానాలను గెలుచుకుని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ తరువాత నాలుగేళ్లకు కేసీఆర్ తెలంగాణ అసెంబ్లీని రద్దు చేసి ముందస్తుకు వెళ్లారు.ఆ ఎన్నికలలో కూడా బీఆర్ఎస్ విజయం సాధించింది. ఇప్పుడు ముచ్చటగా మూడో సారి కూడా అధికారాన్ని కైవసం చేసుకుని హ్యాట్రిక్ సాధించాలన్న పట్టుదలతో కేసీఆర్ ఉన్నారు. అయితే ఈ మధ్య కాలంలో ఆయన జాతీయ రాజకీయాలంటూ ఒక విధంగా నేల విడిచి సాము చేసి..తెలంగాణ




రాష్ట్ర సమితిని కాస్తా భారత రాష్ట్ర సమితిగా మార్చేసి జాతీయ పార్టీ చేసేశారు. దీంతో ఆయన తెలంగాణ సాధించాను అని చెప్పుకునే అవకాశాన్ని ఈ ఎన్నికలలో చేజేతులా జారవిడుచుకున్నారు. ఇక కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి జన్మదిన కానుకగా వచ్చే ఎన్నికలలో తెలంగాణలో కాంగ్రెస్ కు అధికారం కట్టబెట్టాలంటూ తెలంగాణ సెంటిమెంటును అనుకూలంగా మార్చుకునేందుకు ప్రయత్నిస్తున్నది. అదే సమయంలో అప్పట్లో పెద్దమ్మనే కాదు చిన్నమ్మనూ గుర్తుంచుకోండి అంటే కేంద్ర మాజీ మంత్రి, దివంగత సుష్మా స్వరాజ్ పార్లమెంటు వేదికగా చేసిన వినతిని గుర్తు చేస్తూ అప్పటి విపక్షం బీజేపీ మద్దతు ఇవ్వడం వల్లనే తెలంగాణ సాకారమైందనీ, తెరాస ఆవిర్భావానికి ముందే బీజేపీ ప్రత్యేక తెలంగాణకు అనుకూలంగా మాట్లాడిందనీ కేంద్ర మంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి అంటున్నారు.దీంతో ఇప్పుడు మూడు పార్టీలూ అంటే బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలు మూడూ కూడా తెలంగాణ ఇచ్చిందెవరు? తెచ్చిందెవరు? సాకారం చేసిందెవరు? అన్న ప్రచారంతో ప్రజల ముందుకు వస్తున్నారు. ఈ ప్రచారంలో గతంలో ఎన్నడూ లేని విధంగా బీజేపీ ఒకింత దూకుడు ప్రదర్శిస్తోంది.

1998 నుంచి తెలంగాణ విమోచన దినోత్సవాలు జరపాలంటూ బీజేపీ డిమాండ్ చేస్తోందని కిషన్ రెడ్డి గుర్తుచేస్తున్నారు. అలాగే అధికారంలోకి రాగానే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని చెప్పిన కేసీఆర్ సమైక్యత దినం అంటూ మాట మార్చారని విమర్శిస్తున్నారు. ఏరకంగానైతే.. 15 ఆగస్టు, 26 జనవరి నిర్వహిస్తామో.. అలాగే సెప్టెంబర్ 17ను కూడా రాష్ట్రవ్యాప్తంగా వైభవోపేతంగా జరపాల్సిన అవసరం ఉంది. కేంద్ర సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో అధికారికంగా తెలంగాణ ఉత్సవాలు నిర్వహించామని కిషన్ రెడ్డి అంటున్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన ఉత్సవాలు నిర్వహిస్తామని ఆయన అంటున్నారు. మొత్తం మీద రాష్ట్రంలో మూడు పార్టీలూ తెలంగాణ తెచ్చింది? ఇచ్చింది, సాకారం చేసింది మేమేనంటున్నారు. అయితే ప్రజలు ఏ పార్టీని విశ్వసిస్తున్నారు? తెలంగా ఆవిర్భావమై పదేళ్ల తరువాత అభివృద్ధి, తెలంగాణ ఆకాంక్షల గురించి కాకుండా ఇంకా సెంటిమెంటునే పట్టుకు వేళాడటాన్ని ప్రజలు ఎలా తీసుకుంటున్నారు అన్నది అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు తేలుస్తాయని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

# సాధారణ సర్వసభ్య సమావేశం

## కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం.. నూతన అంశాలకు నాంది

**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి అధ్యక్షతన సాధారణ సర్వ సభ్య సమావేశం బుధవారం నిర్వహించడం జరిగింది. ఇందులో 35 అంశాలతో కూడిన ఎజెండాను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది.
చర్చించిన ప్రధాన అంశాలు :

**"బర్తన్ బ్యాంక్ (స్టీల్ పాత్రల బ్యాంక్)"**

తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ & కమీషనర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి ఆదేశాల మేరకు నగర పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నుండి పెరుగుతున్న కాలుష్యం, దాని ప్రమాదకరమైన ప్రభావాలు ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు... వాటి నివారణకు నగర పరిధిలో "బర్తన్ బ్యాంక్ (స్టీల్ పాత్రల బ్యాంక్)" లను ఏర్పాటు చేసి మున్సిపల్ కార్పొరేషన్ మహిళల స్వయం సహాయక బృందాలకు (SHGs) పాత్రల బ్యాంకులను నిర్వహించేలా ప్రోత్సాహించవలసి ఉన్నది. తద్వారా నగరంలో ప్లాస్టిక్ నిర్మూలనను తగ్గించడమే కాకుండా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎంతో మంది మహిళలకు ఉపాధి కల్పించడం జరుగుతుంది.

**"స్వచ్ఛ బడి ఏర్పాటు"**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సమీకృత వ్యర్థల శుద్ధీకరణ పార్క్ నందు స్వచ్ఛ బడి ఏర్పాటు చేసి అవసరమైన స్టడీ మెటీరియల్ అందుబాటులో ఉండేవిధంగా నిర్ణయించారు.
తద్వారా పాఠశాల, కళాశాల విద్యార్థులతో పాటు నగర ప్రజలకు తడి, పొడి, హానికరక చేత్త క్షేత్ర స్థాయిలో వేరు చేయడం, కంపోస్టింగ్, రీసైక్లింగ్, సింగల్ యూజ్ ప్లాస్టిక్ ద్వారా జరిగే నష్టాలు, వాటికి ప్రత్యామ్నాయంగా పేపర్, జ్యూట్ వస్తువుల వినియోగం, స్వచ్ఛ భారత్, స్వచ్ఛ తెలంగాణ నిర్మాణం కొరకు చేపట్టవలసిన కార్యక్రమాలు పూర్తి అవగాహన ప్రజలకు వివరించడం జరుగుతుంది.
వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నగర పరిధిలో అవసరమైన చోట పారిశుధ్య కార్యక్రమాలు క్రమం తప్పకుండ నిర్వహించడంతో పాటు ఈ సంవత్సరం పీర్జాదిగూడ మినీ ట్యాంక్ బండ్ వద్ద వినాయక నిమజ్జనం కొరకు ప్రత్యేక ఏర్పాటు చేసే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుంది.
నగర పరిధిలో వర్షాల కారణంగా పాడైనా రోడ్లు, భూగర్భ డ్రైనేజీలను త్వరతగతిన మరమ్మత్తులు చేయాలని సూచించారు.
ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ ఇస్లావత్ నమ్య, కార్పొరేటర్లు, కొ ఆప్షన్ సభ్యులు, DEE శ్రీనివాస్, ఆర్ఓ శ్రీనివాస్ రెడ్డి, HMWS మేనేజర్ రమ్య, టౌన్ ప్లానింగ్ ACP శ్రీనివాస్, విద్యుత్ ADE శ్రీనివాస్ రెడ్డి, మేనేజర్ జ్యోతి రెడ్డి, మున్సిపల్, రెవిన్యూ తదితరులు పాల్గొన్నారు.





**"ఆత్మ నిర్భర్ వార్డు"**

CDMA ఆదేశాల మేరకు నగర పరిధిలో రెండు 2 వార్డులను ఆత్మ నిర్భర్ వార్డులుగా గుర్తించి దీనికొరకు ప్రతి డివిజన్ పరిధిలో ఈ క్రింది కార్యకలాపాలను తప్పనిసరిగా అమలు చేయవలసి ఉన్నది.

1. 100శాతం ప్రతి ఇంటి నుండి చెత్త సేకరించబడటం.
2. 100శాతం గృహాలు మూలాధార విభజన (తడి & పొడి వేరు) చేయడం.
3. స్వచ్ఛ వాహనాలు తప్పనిసరిగా తడి, పొడి చెత్తను విడిగా సేకరించడానికి విభజనలను కలిగి ఉండాలి.
4. ఆత్మ నిర్భర్ వార్డుల కోసం నియమించబడిన స్వచ్ఛ ఆటోల ద్వారా వేరు చేయబడిన వ్యర్థాల సేకరణను నిర్ధారించడానికి అవసరమైతే అదనపు కార్మికులను కేటాయించడం.
5. ఈ వార్డులలోని 15శాతం మంది హౌస్ హోల్డ్‌లు హోమ్ కంపోస్టింగ్ సాధన చేయటం.
6. వార్డు స్థాయి కమ్యూనిటీ కంపోస్టింగ్ అమలు చేయడం.
7. ఈ వార్డులలో DRCCS పనిచేయాలి.
8. ఈ వార్డుల గుండా వెళ్లే నాలాలలో డ్యూయల్ స్క్రీన్‌లను ఇన్‌స్టాల్ చేయాలి.
9. SUP(సింగల్ యుజ్ plastic)పై 100 శాతం నిషేధాన్ని అమలు చేయాలి.

నగరంలో దోమల నివారణకు నీరు నిల్వ ఉండే ప్రాంతాలలో బ్లీచింగ్ పౌడర్, నువన్ స్ప్రే మరియు చెరువుల్లో, కుంటల్లో ఆయిల్ బాల్స్ వేసి, స్ప్రేయింగ్ మిషన్లతో ఆంటీలార్వా పిచికారీ చేసి దోమలవృద్ధికై నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. ఇంటి లోపల గోడలపై పిచికారీ చేసే దోమల మందు సింజెంట వారి ఐకాన్ (Syngenta ICON) క్రిమి సంహారక మందు పిచికారి చేపట్టాలని దీని వల్ల ఆరోగ్య పరంగా ఎలాంటి ఇబ్బందులు కలగవని, ఇంట్లోకి దోమలు రాకుండా నివారించ వచ్చన్నారు.



# పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

### 100 రోజుల్లో అమలు చేసే 6 గ్యారెంటీ పథకాలు

**జయభేరి, పరకాల, సెప్టెంబర్ 20**

త్వరలో జరగబోయే ఎన్నికలలో పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పరకాల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి లు ధీమా వ్యక్తం చేస్తున్నాం. పరకాల గడ్డపై కాంగ్రెస్ పార్టీ కంచుకోటని, పార్టీ ముఖ్య నేతలు కలిసి పనిచేసే మా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బలంగా ఉన్నారని వారు కృషి ద్వారానే పరకాలలో కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలకు దోహదమని తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీ జెండా పరకాల గడ్డపై రెపరెపలాడించడమే మా లక్ష్యమని అందుకోసం మా శాయ శక్తుల పరకాల నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్త కాంగ్రెస్ గెలుపు పై కష్టపడాలని వంద రోజులు కష్టపడితే అధికారం కాంగ్రెస్ పార్టీ చేపడుతుదని, కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి సమస్యలు ఉన్న ప్రక్కకు పెట్టి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయాకై ప్రతి కార్యకర్త కృషి చేయాలని తెలియజేస్తున్నాము. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు పథకాలను అమలు చేస్తుందని తెలియజేస్తున్నాం. 1. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు నెలకు రూ, ఇరువై ఐదు వేల గ్యాస్ సిలిండర్ రూ.అయిదు వందల కి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం 2.,రైతు భరోసా క్రింద రైతు బంధు ఎకరానికి రూ పదియేను వేలు కౌలు రైతులకు కూడా వర్తింపు, రైతు కూలీలకు సంవత్సరానికి పనెండు వేలు వరి పంటకి క్వింటాకి రూ. ఐదు వందలు, 3.ఇందిరమ్మ ఇల్లు లేని వారికి ఇంటి స్థలంలో నిర్మాణానికి రూపాయలు ఐదు లక్షల సాయం ఉద్యమకారుల కుటుంబానికి ఇరవై ఐదు వందల చ. గజాల స్థలం. ఇంటి నిర్మాణం. 4.గృహ జ్యోతి ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్ల వరకు ఉచిత కరెంట్ 5. యువ వికాసం విద్యార్థులకు ఐదు లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ 6. చేయూత నెలకు రూ. నాలుగు వేల చొప్పున పించను, రూ. పది లక్షల వరకు రాజీ ఆరోగ్యశ్రీ బీమా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలు అన్నింటిని అమలుపరుస్తుందని మేము ఈ సందర్భంగా వ్యక్తం చేస్తున్నాం.



# గణేష్ నిమజ్జనానికి కొలను సిద్ధం కార్పొరేటర్

**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ లోని నల్ల చెరువు సమీపంలోని కొలనులో గణేష్ నిమజ్జనానికి కార్పొరేటర్ మందముల్ల రజితపరమేశ్వర్ రెడ్డి పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేశారు. భక్తులకు నిమజ్జన సమయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు కొలనులో ఏర్పాట్లు చేయడం జరిగింది. బుధవారం కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, ఈఈ నాగేందర్, ఏఈ సాయికిరణ్, డిఈ చందన తో కలిసి ఉప్పల్ లోని గణేష్ నిమజ్జన కొలనును పరిశీలించారు. భక్తులకు అన్ని రకాలుగా సౌకర్యంగా ఉండేలా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాకారం లక్ష్మణ్, లింగంపల్లి రామకృష్ణ, తుమ్మల దేవి రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, సుంకు శేఖర్ రెడ్డి, నవీన్, పాలడుగు లక్ష్మణ్, రాజేందర్ రెడ్డి, మశెట్టీ రాఘవేంద్ర గుప్తా, మంద మురళి కృష్ణ రెడ్డి, పూజారి హనుమంతు, గజ్జల వెంకట్ రెడ్డి, నాగారం వెంకటేష్, పుల రాము, ఢిల్లి చంద్రశేఖర్ రెడ్డి, రఘు, త్రైసేన్, రేణుక తదితరులు పాల్గొన్నారు.



# ఉప్పల్ హిల్స్ లో షాక్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

### సాయికుమార్ కుటుంబాన్ని ఆదుకున్న పరమేశ్వర్ రెడ్డి

**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ డివిజన్లోని ఉప్పల్ హిల్స్ లో జరిగిన విద్యుత్ షాక్ సర్క్యూట్ తో సాయి కుమార్ గృహం పూర్తిగా దగ్ధం అయింది. విషయం తెలుసుకున్న ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు మందముల పరమేశ్వర్ రెడ్డి సాయి కుమార్ కుటుంబాన్ని పరామర్శించారు. షాక్ సర్క్యూట్ కారణంగా సాయి కుమార్ కుటుంబం పూర్తిగా రోడ్డుపాలయింది. డ్రైవర్ గా చేసుకుంటూ అద్దె ఇంట్లో సాయి కుమార్ కుటుంబం నివాసం ఉంటుంది. మంగళవారం రాత్రి ఇంట్లో విద్యుత్ శాఖ కారణంగా ఇల్లు పూర్తిగా కాలిపోయింది విషయం తెలుసుకున్న పరమేశ్వర్ రెడ్డి సాయి కుమార్ కుటుంబానికి అన్ని రకాల సహాయాన్ని అందజేశారు. సాయి కుమార్ ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో ఆ కుటుంబాన్ని పరమేశ్వర్ రెడ్డి ఆదుకున్నారు. సాయి కుమార్ కుటుంబం మళ్లీ సాధారణ స్థితికి రావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం సాయి కుమార్ కుటుంబానికి కావాల్సిన సహాయ సహకారాలను అందజేయాలని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దుర్గం నవీన్ యాదవ్, అబ్బాయా, గోవింద్ కుమార్ స్వామి, రామ చందర్, మోకాల సంతోష్ రెడ్డి రవీందర్, గోవర్ధన్, ఎన్ శ్రీను, మేడి గిరిబాబు, మేడి సతీష్, ఏ కృష్ణ యాదవ్, కాలనీవాసులు పాల్గొన్నారు.



# బాధితులకు అండగా బండారి లక్ష్మారెడ్డి

**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ డివిజన్ కురుమ నగర్ కు చెందిన నిమ్మల సాయిబాబు, నిమ్మల విజయలక్ష్మి. 4 సంవత్సరాల నుండీ అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. నిన్న రాత్రి ఫ్రిడ్జ్ పేలి ఇల్లు వస్తువులు అన్ని దగ్ధం అవడం జరిగింది. విషయం తెలుసుకున్న ఉప్పల్ నియోజకవర్గ BRS పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి వెంటనే సంఘటన స్థలాన్ని పరిశీలించి వారికి ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా తమ ట్రస్ట్ ద్వారా ఎల్లప్పుడూ ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ అబ్బయ్య, పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



Dr. AS రావు 109వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఉప్పల్ నియోజకవర్గ BRS పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామరావు, AS రావు నగర్ డివిజన్ ప్రెసిడెంట్ కాసం మహిపాల్ రెడ్డి, VSN రాజు, సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

- జయభేరి, కాప్రా



అనారోగ్యంతో మృతి చెందిన నాచారం కు చెందిన BRS సీనియర్ నాయకుడు శ్రీరామ్ సత్యనారాయణ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించిన ఉప్పల్ నియోజకవర్గ BRS పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో BRS రాష్ట్ర నాయకులు సాయి జేన్ శేకర్, పార్టీ నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

- జయభేరి, ఉప్పల్

# తానా అంతర్జాతీయ కవయిత్రుల సమ్మేళనం

## "ప్రత్యేక అతిథి" గా డా.కె.మమత

**జయభేరి, హైదరాబాద్ :**



ఉత్తర అమెరికా తెలుగు సంఘం, తానా ప్రపంచ సాహిత్య వేదిక సెప్టెంబర్ 24 వ తేదిన ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న నారీ సాహిత్య భేరీ", అంతర్జాతీయ శతాధిక కవయిత్రుల సమ్మేళనం కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ కు చెందిన ప్రముఖ రచయిత్రి డా. కె. మమత ను ప్రత్యేక అతిథిగా తానా సంస్థ ఆహ్వానించింది. తానా నిర్వహిస్తున్న ఇంతటి ప్రతిష్టాత్మకమైన కార్యక్రమంలో కవిత్వం వినిపించటానికి తనకు విశిష్టమైన స్థానాన్ని కల్పించినందుకు తానా అధ్యక్షులు నిరంజన్ శృంగవరపు, తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డాక్టర్ ప్రసాద్ తోటకూర, సమన్వయకర్త చిగురుమళ్ళ శ్రీనివాస్ కు అమె ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా బుదవారం కాచిగూడ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ 14 గంటల పాటు నిర్విరామంగా జరిగే సాహిత్య సమ్మేళనం ఇదని తెలిపారు. భారత్ తో పాటు విశ్వవ్యాప్తంగా సుమారు 15 దేశాలకు చెందిన ప్రముఖ తెలుగు కవయిత్రులు, రచయిత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని ఆమె పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో అంతర్జాలంలో జరిగే ఈ కార్యక్రమం 10 కి పైగా మాధ్యమాలలో ప్రత్యక్ష ప్రసారం చేస్తారన్నారు. యూరోపియన్ దేశాలు, అమెరికా వంటి దేశాల్లో, ప్రత్యక్ష ప్రసారం వస్తుందన్నారు. ఇటువంటి ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొనడానికి తనను ఎంపిక చేసినందుకు మమత హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్, కాచిగూడ లోని బద్రుక కళాశాలలో తెలుగు అధ్యాపకురాలుగా సేవలు అందిస్తున్న మమత అనేక వచన కవితలు రచించారు. రచయిత్రి గా, ప్రఖ్యాతి పొందారు. సామాజిక సేవలో ప్రధాన భూమిక పోషిస్తూ అనేకమంది కవులను ప్రోత్సహిస్తున్నారు. మమతకి తానా ద్వారా అంతర్జాతీయ గుర్తింపు రావడం పట్ల బద్రుక కళాశాల అధ్యాపకులు, కుటుంబ సభ్యులు, బంధువులు, పలువురు పెద్దలు, కవిలు పండితులు మమతను అభినందించారు.

# కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**జయభేరి, ఉప్పల్ :**



కాలనీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా అని ఉప్పల్ నియోజకవర్గ BRS పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం రామంత పూర్ డివిజన్ పరిధిలోని సత్యా నగర్ లో కాలనీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తమ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా అని తాను ఎల్లప్పుడు అందుబాటులో వుంటా అని కాలనీలో ప్రధాన సమస్య ఐనా డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తా అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో BRS రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు, కాలనీల అధ్యక్షులు సాగర్, రవీందర్ రెడ్డి, కృష్ణ రెడ్డి, సీతమ్మ, సుగుణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జిఆర్ రెడ్డి నగర్ వాసుల ఏకగ్రీవ తీర్మానం

**జయభేరి, కాప్రా :**



AS రావు నగర్ డివిజన్ జిఆర్ రెడ్డి నగర్ కి చెందిన వాసులు మొదటి సారిగా మాజీ కార్పొరేటర్ కొత్త రామరావు, డివిజన్ ప్రెసిడెంట్ కాసం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సైనిక్ పూరి లోని BRS పార్టీ కార్యాలయం కాలనీ లో తీర్మానం చేసి అందరూ కలిసి ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కే మా మద్దతు అని ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉన్న నాయకుడు బండారి లక్ష్మారెడ్డి ని అధిక మేజరితో గెలిపించుకోవాలని అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సాంబ శివ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జగన్ మోహన్ రెడ్డి, ఎల్లయ్య, భద్రయ్య, శేకర్ రెడ్డి, రామలింగం, గురునాథ్ రెడ్డి, చంద్రా రెడ్డి, బిక్షపతి రెడ్డి, కిషన్ సింగ్, వెంకట రాములు, ఆనందచారి, వర్దిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభాత జయభేరి
jayabheridaily.com

# సీతక్కకు జ్యోతి పోటీ ఇచ్చేనా

**జయభేరి, వరంగల్, సెప్టెంబర్ 20**

తమకు కొరకరాని కొయ్యగా మారిన ములుగు అసెంబ్లీ నియోజకవర్గంపై ఈసారి స్పెషల్‌గా ఫోకస్ పెట్టింది బీఆర్ఎస్. కాంగ్రెస్ పార్టీ తరపున ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న సీతక్కే టార్గెట్‌గా పావులు కదుపుతోంది. ఈసారి కూడా కాంగ్రెస్ తరపున ఆమె అభ్యర్థిత్వమే ఖాయమనుకుంటున్న టైంలో పోటీకి అంతే దీటైన ఆదివాసీ నాయకురాలిని బరిలో దింపింది. వ్యూహాత్మకంగానే... ములుగు బీఆర్ఎస్ అభ్యర్థిగా బడే నాగజ్యోతిని ఎంపిక చేసినట్టు ప్రచారం జరుగుతోంది. రాజకీయ అనుభవం పెద్దగా లేని నాయకురాలి ఎంపిక వెనక భారీ కసరత్తే జరిగిందంటున్నారు. ఆదివాసీలకు అవసరం ఉన్న ప్రతి సందర్భంలోనూ.. నేనున్నానని ముందుకు వస్తూ.. నియోజకవర్గంలో తిరుగులేని నాయకురాలిగా ఎదిగారు అనసూయ అలియాస్ సీతక్క. కోయ సామాజిక వర్గానికి చెందిన, మాజీ మావోయిస్ట్ అయిన సీతక్కకు కోయలతో పాటు మావోయిస్టు భావజాలం ఉన్న ఓ వర్గం అండగా ఉంటోంది. ఇక సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రజాదరణ పొందారు. గతంలో ఆమెను బీఆర్ఎస్‌లోకి తీసుకోవాడానికి ప్రయత్నించి విఫలమైనట్టు ప్రచారం కూడా ఉంది. దీంతో ఈసారి ఎన్నికల్లో ఆమెకు చెక్ పెట్టాలంటే... అదే సామాజిక వర్గానికి చెందిన, అలాంటి మావోయిస్ట్ బ్యాక్‌గ్రౌండే ఉన్న నాగజ్యోతి కరెక్ట్ అనుకుని ఆమెను బరిలో దింపినట్టు తెలిసింది. కోయ సామాజిక వర్గానికే చెందిన నాగజ్యోతి తల్లిదండ్రులు రాజేశ్వరి, నాగేశ్వరరావు





ఇద్దరూ గతంలో మావోయిస్ట్ పార్టీ తరపున అజ్ఞాతంలో పని చేశారు. ఆమె బాబాయి దామోదర్ ఇప్పటికీ మావోయిస్టు కీలక నేతగా ఉన్నారు. ఈ పరిస్థితుల్లో ఓట్లు చీల్చి సీతక్కకు చెక్ పెట్టి ములుగులో పాగా వేయాలంటే నాగజ్యోతే కరెక్ట్ అని ఆమెను రంగంలోకి దింపిందట బీఆర్ఎస్ అధినాయకత్వం. సీతక్కను ఎదుర్కొనేందుకు చాలా రోజులుగా కసరత్తు చేస్తోంది బీఆర్ఎస్. నియోజకవర్గం అభివృద్ధితో పాటు జిల్లా ఏర్పాటు, వరదల సమయంలో స్వయంగా సీఎం పర్యటించడం లాంటి చర్యలతో పొలిటికల్ గాలిని తమవైపు తిప్పుకునే ప్రయత్నం చేశారు. ఏటూరునాగారం లాంటి మారు మూల ప్రాంతాన్ని సైతం సందర్శించారు సీఎం. 2018 ఎన్నికల్లో ములుగు ఓటర్లు భిన్నమైన తీర్పు ఇచ్చినా.., సీఎం కేసీఆర్ మాత్రం ఇచ్చిన మాట ప్రకారం జిల్లా ఏర్పాటు చేశారు. ఇదే ఎజెండాగా వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా... ఇక్కడ బీఆర్ఎస్ జెండా ఎగురవేయాలని అధిష్టానం ఆలోచిస్తోంది. ఈ క్రమంలోనే మొదటగా నాగజ్యోతికి తాడ్వాయి జడ్పీటీసీగా అవకాశం ఇచ్చారు. తర్వాత ములుగు జిల్లా మొట్టమొదటి వైస్ చైర్ పర్సన్‌గా ప్రమోట్ చేశారు. ఇప్పుడు ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించింది అధికార పార్టీ. ఒక ఆదివాసి నాయకురాలిని ఎదుర్కోవడానికి అదే బ్యాక్ గ్రౌండ్ ఉన్న మరో నాయకురాలిని రంగంలోకి దించిన బీఆర్ఎస్ ప్రయత్నాలు ఏ మేరకు ఫలిస్తాయన్న ఆసక్తి పెరుగుతోంది. మరో వైపు టికెట్ ఆశించి భంగపడ్డ మాజీ మంత్రి చందూలాల్ కొడుకు బీజేపీలో చేరి బరిలో నిలవడంతో... ఆయన వల్ల ఎవరికి నష్టమన్న విశ్లేషణలు సైతం ఉన్నాయి.

## బీబీనగర్ ప్రభుత్వ ఆసుపత్రితో అగ్ని ప్రమాదం

**జయభేరి, యాదాద్రి**

యాదాద్రి భువనగిరి జిల్లాలో బీబీనగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు వ్యాపించాయి. మంటలను గమనించిన స్థానికులు ఆసుపత్రి సిబ్బంది మంటలను ఆర్పి ప్రయత్నం చేశారు. అప్పటికే అక్కడ ఉన్న ఆసుపత్రి సామాగ్రి పూర్తిగా దగ్ధమైంది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విద్యుత్ షాక్ తో ప్రమాదానికి కారణమా లేక ఆకతాయిలు ఎవరైనా తగులబెట్టారని పోలీసులు విచారణ చేస్తున్నారు.

## భూపాలపల్లి జిల్లాలో రెండు కార్లు ఢీ

**ఒకరి దుర్మరణం.. ఏడుగురికి తీవ్రగాయాలు**



**జయభేరి, జయశంకర్ భూపాలపల్లి**

జిల్లాలో మంగళవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కాటారం మండలం మేడిపల్లి అటవీ ప్రాంతంలో ఎదురెదురుగా వచ్చిన రెండు కార్లు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా.. ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. మృతుడు పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన సింగరేణి రిటైర్డ్ కార్మికుడు బొంకూరి నర్సయ్యగా గుర్తించారు. కాగా, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం వరంగల్ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వృద్ధురాలైన అత్తని దారుణంగా కొట్టిన కోడలు

**జయభేరి, యాదాద్రి**

భువనగిరిలో.. మానవత్వం మంట కలిసింది. వృద్ధురాలైన అత్తను .. కోడలు విచక్షణారహితంగా కొట్టిన సంఘటన వెలుగులోకి వచ్చింది. గత కొంతకాలంగా.. లక్ష్మమ్మ అనే వృద్ధురాలును.. తన పెద్ద కోడలు పద్మ చీపిరి కట్టతో విచక్షణ రహితంగా కొడుతున్నదట. ఈ విషయం తెలుసుకున్న తన చిన్న కుమారుడు సహించలేక.. స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వృద్ధురాలి లక్ష్మమ్మ సొంతూరు వలిగొండ , భువనగిరిలో పెద్ద కొడుకు దగ్గరికి వచ్చి ఉంటున్న సమయంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ప్రైవేటు బస్సు లారీ ఢీ




**జయభేరి, వినుకొండ**

ప్రకాశం జిల్లా మేడపి సమిపంలో తెల్లవారుజామున ప్రైవేటు బస్సు లారీ ఢీ కొన్న సంఘటనలో ఒక మహిళ మృతి చెందింది. మరో ఇరవై మంది వరకు గాయపడ్డారు. కర్నూలు జిల్లా నందికొట్కూరు, ఎమ్మిగనూరు కు చెందిన మెప్మా సిబ్బంది (మహిళలు) విజయవాడ లో ట్రైనింగ్ కు బయలుదేరారు. మార్గమధ్యలో వీరి బస్సు ముందు వెళ్తున్న మరో వాహనం ప్రమాదానికి గురి కాగా అందులో ప్రయాణిస్తున్న వారు కూడా ఈ బస్సు లో ఎక్కారు...మేడపి వద్దకు వచ్చే సరికి ఎదురుగా వస్తున్న లారీ వీరి బస్సు ను ఢీ కోనడంతో ప్రమాదం సంభవించింది.ఈ ప్రమాదంలో సుమారు 20 మందికి గాయాలు కాగా, మరో మహిళ మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న త్రిపురాంతకం, కురిచేడు, వినుకొండ 108 సిబ్బంది వెంటనే క్షతగాత్రులను పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

## మంచ మెక్కిన తిరువూరు



**జయభేరి, విజయవాడ**

ఎన్టీఆర్ జిల్లా తిరువూరు పట్టణంలో ప్రజలు విష జ్వరాలతో విల విల్లాడుతున్నారు. ఇంటింటా జ్వర పీడితులు వున్నారు. డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా జ్వరాలతో ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు కిట కిట లాడుతున్నాయి. విషజ్వరాలు ఇంటిల్లిపాదిని చుట్టబెడుతున్నాయి. దగ్గు, జ్వరం, ఒళ్ళు నొప్పులు, ప్లేట్ లెట్స్ తగ్గి పోవటం లక్షణాలతో ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. పట్టణం లో అద్వాన్న పారిశుధ్యం, దోమలు స్వైర విహారం తో రోగుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. మున్సిపల్ పరిపాలన శాఖ అధికారుల తీరు పట్ల సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. మరోవైపు, పట్టణం లో డెంగ్యూ జ్వరాలు లేనే లేవని ప్రభుత్వ వైద్య అధికారులు, ఏఎన్ఏం లు అంటున్నారు.

# పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి

- మాడల్ కోడ్ ఆఫ్ కండెక్ట్ ను పకడ్బందిగా అమలు చేయాలి
- అభ్యర్థుల ఎన్నికల ఖర్చు పై పకడ్బంది నిఘా ఏర్పాటు
- ఎన్నికల విధుల నిర్వహణలో అలసత్వం వహించరాదు
- ఎన్నికల విధుల నిర్వహణ పై నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



**జయభేరి, జయశంకర్ భూపాలపల్లి**

రాబోయే అసెంబ్లీ ఎన్నికలను జిల్లాలో పారదర్శకంగా నిర్వహించేందుకు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. బుధవారం తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా నోడల్ అధికారులతో రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ... ఓటరు జాబితా సవరణ పూర్తి చేసుకొని అక్టోబర్ 4న తుది ఓటరు జాబితా విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. అక్టోబర్ మొదటి రెండు వారాల్లో ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉన్నందున నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులు పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల విధుల నిర్వహణకు అవసరమైన మానవ వనరులు సిద్ధం చేయాలని, మన జిల్లాలో భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో ఎన్నికల విధులు పర్యవేక్షణ ఉంటుందని అన్నారు. ఎన్నికల విధుల నిర్వహణ కోసం కేటాయించే సిబ్బంది ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం జరగాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి పంపిణీ పకడ్బందిగా జరిగేలా ప్రణాళికలు తయారు చేయాలని, ఎన్నికల నేపథ్యంలో వినియోగించే వాహనాల పరిశీలించి సర్టిపై చేయాలని అన్నారు.

పోలింగ్ అధిక శాతం నమోదయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, పట్టణ ప్రాంతాల్లో విస్తృతంగా ఓటు ప్రాముఖ్యత పై అవగాహన కల్పించాలని కలెక్టర్ అన్నారు. ఎన్నికల సమయంలో అభ్యర్థుల ఖర్చు పై పకడ్బంది నిఘా ఉండాలని కలెక్టర్ తెలిపారు. సి విజల్ వినియోగం పై ప్రచారం కల్పించాలని అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసినప్పటి నుంచి మాడల్ కోడ్ ఆఫ్ కండెక్ట్ ను పకడ్బందిగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. మీడియా సర్టిఫికెషన్ మానిటరింగ్ సెంటర్ ఏర్పాటు, పేయిడ్ న్యూస్, మీడియా సెంటర్ ఏర్పాటు తదితర అంశాల పై పాత్రికేయులకు ముందుగా సమాచారం అందించాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల సమయంలో 1950 నెంబర్ కు వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద దివ్యాంగుల ఓటర్లు పోలింగ్ లో పాల్గోనేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో రమాదేవి, డీఎస్పీ రాములు, డి ఆర్ డి ఓ పురుషోత్తం, జెడ్పి సీఈవో విజయలక్ష్మి, సిపిఓ శామ్యూల్, డీఈఓ రామ్ కుమార్, డీఎఫ్ఓ అవినాష్, డి పి ఆర్ ఓ శ్రీధర్, ఈ డి ఎస్ సి కార్పొరేషన్ వెంకటేశ్వర రావు, ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు, ఎస్సీ డెవలప్మెంట్ అధికారి సునీత, డిస్ట్రిక్ట్ ఆడిట్ ఆఫీసర్ శ్రావన్, రవాణా అధికారి సంధాని , తదితరులు పాల్గొన్నారు.

# పుడమి తల్లికి తూట్లు

### అడుగంటుతున్న భూగర్భ జలాలు.. అక్రమంగా రాత్రిపూట బోర్ల తవ్వకాలు

**జయభేరి, ములుగు**

ములుగు జిల్లా ఏటూర్ నాగారం ఏజెన్సీ ప్రాంతమైన ఆకుల వారి ఘనపురం గ్రామీణ ప్రాంతంలో ఎలాంటి అనుమతులు రిజిస్ట్రేషన్ లేకుండానే ఏలాంటి నిబంధనలు పాటించకుండా నిబంధనలు తుంగలో తొక్కి భూగర్భ జలాలు అడుగంటుతున్న. ప్రకృతి వనరులు. పర్యావరణం దెబ్బతింటున్న. అధికారులకు పెద్ద మొత్తంలో మూడుపులు ముట్ట చెప్పి. వారి అండదండలతో నిబంధనలను గాలికి వదిలేసి రాత్రి సమయంలో అక్రమంగా దొంగ చాటున పుడమి తల్లికి తూట్లు పొడుస్తూ.మోటార్ బోర్లు భారీ యంత్రాలతో గంటల వ్యవధిలోనే వాణిజ్య అవసరాలకు. బహుళ అంతస్తుల భవన నిర్మాణాలకు ముందస్తుగా అక్రమంగా బోర్ల తవ్వకాలు చేపడుతూ అందిన కాడికి దోచుకుంటున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో 5వ షెడ్యూల్ 6వ షెడ్యూల్ భూభాగంలో ప్రభుత్వ భూములు. అసైన్డ్ భూములు. ఐటీడీఏ పీవో కోర్టులో ఉన్న ఎల్ టి ఆర్ భూములలో చట్టాలను తుంగంలో తొక్కి. సంపాదన ధ్యేయంగా బోర్ సెట్టు. భూమాఫియా. వారితో కుమ్మక్కైన అధికారులు కాసులకు కక్కుర్తి పడి.ఇలాంటి అనుమతులు ఇవ్వకుండా నిబంధనలు పాటించకుండా.వారి ఇష్ట రాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. భూగర్భ జల సంరక్షణ చర్యలు సుకోవడంలో శూన్యం.భూగర్భ జల వనరుల దాటిలో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉన్నప్పటికీ. ఎలాంటి



నిబంధనలు పాటించడంలేదు. ఇంటి నిర్మాణం చేపట్టడంకు ముందు స్థానిక గ్రామపంచాయతీ అనుమతులురిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉన్నప్పటికీ.ఎలాంటి అనుమతులు రిజిస్ట్రేషన్ చేసుకోకుండానే.విద్యుత్ శాఖ అధికారుల అనుమతి లేకుండానే. అక్రమంగా పనులు చేయించుకోవడం కోసం ముడుపులు ముట్టజెప్పి నిబంధనలను పాతర వేసి ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ రెవిన్యూ అసైన్డ్ భూములు ఐటీడీఏ పీవో కోర్టులో పెండింగ్లో ఉండగానే గుట్టు చప్పుడు కాకుండా దొంగచాటుగా రాత్రి సమయంలో అక్రమంగా బోర్ల తవ్వకాలు చేపడుతూ. వాణిజ్యపరంగా బహుళ అంతస్తుల భవన నిర్మాణాలకు బోర్ల తవ్వకాలు అవసరం ఉండడంతో ముందుగా బోరు ఏర్పాటు చేయడమే లక్ష్యంగా భూమాఫియా. బోరింగ్ సెట్ వ్యాపారులు. అధికారులతో కుమ్మక్కై లక్షలాది రూపాయలు చేతులు మారుతూ. ఏజెన్సీ ప్రాంతంలో అటవీ భూములు. ప్రభుత్వ రెవెన్యూ భూములనే తేడా లేకుండా. భారీ యంత్రాలతోబోరు తవ్వకాలు జరుపుతున్న విషయం. స్థానిక రెవెన్యూ అధికారులకు. సమాచారం ఉన్నప్పటికీ తమకేమీ పట్టనట్లుగా చూసి చూడనట్లుగా వ్యవహరించడంతో అధికారుల తీరుపై ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఏజెన్సీ ప్రాంతంలో అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా బోర్ల తవ్వకాలు జరిపిన వారిపై చర్యలు తీసుకొని. వారికి సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని. అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని ఆదివాసీ సంఘాల నాయకులు కోరుతున్నారు

## హనుమాన్ జంక్షన్ పోలీసుల ముందు అయ్యన్న పాత్రుడు

**జయభేరి, గన్నవరం**

నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు బుధవారం నాడు హనుమాన్ జంక్షన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయానికి హాజరైయారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర బహిరంగ సభలో సీఎం జగన్ పై అయ్యన్న అను చిత వ్యాఖ్యలు చేసినట్లు పోలీసు కేసు నమోదయిన సంగతి తెలిసిందే. అయ్యన్నపాత్రుడిపై మాజీ మంత్రి పేర్ని నాని ఉంగుటూరు మండలం ఆత్కూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసారు. ఈ నేపధ్యంలో పోలీసుల నోటీసులకు వివరణ ఇవ్వడానికి అయ్యన్న హనుమాన్ జంక్షన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయానికి హాజరైయారు.

## గ్రామ సర్పంచ్ వరదా లక్ష్మి మృతి

**జయభేరి, మండపేట**

మండపేట మండలం ఏడిద సీతానగరం గ్రామ పంచాయతీ సర్పంచ్ వరదా లక్ష్మి బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆమె వయస్సు 85 సంవత్సరాలు.ఆమెకు ఐదుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

ఉప సర్పంచ్ వరదా చక్రవర్తి ఆమె రెండవ కుమారుడు. వరదా లక్ష్మి భర్త వరదా గణపతి ఉమ్మడి ఏడిద గ్రామ పంచాయతీ లో సభ్యులు గానూ, ఉప సర్పంచ్ గానూ పని చేసారు. సీతానగరం గ్రామాన్ని ఏడిద పంచాయతీ నుండి విడదీయడం లో కీలక పాత్ర వహించారు. వరదా లక్ష్మి భర్త గణపతి అనకాపల్లి ఎంపి గా పని చేసిన కొణతాల రామకృష్ణ, ఆయన తండ్రి ప్రముఖ బెల్లం వ్యాపారి కొణతాల సుబ్రహ్మణ్యంలతో బెల్లం వ్యాపారం నిర్వహించారు. వారి కుటుంబాలతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. సర్పంచ్ మృతి పట్ల శాశనమండలి సభ్యులు తోట త్రిమూర్తులు, జడ్.పి.టి.సి కురుపూడి భవానీ రాంబాబు, ఎం.పి.పి.ఉండమట్ల శ్రీనివాస్, ఎం.పి.టి.సి.అడ్డాల శ్రీదేవి రామరాజు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## పిల్లలకు గర్భిణీ స్త్రీలకు అన్ని ఏర్పాట్లు చేస్తాం

**జయభేరి, నాగర్ కర్నూల్**

నాగర్ కర్నూల్ జిల్లా లోని అంగన్వాడి సెంటర్ లోని బాగా నడుస్తున్నాయని అంగన్వాడీ టీచర్లు ఆయాలు సమ్మె చేస్తున్న జిల్లా కలెక్టర్ సహకారంతో సంబంధించిన శాఖ వారి ప్రోత్సాహంతో పిల్లలకి తల్లులకు గర్భిణీ స్త్రీలకు ఎటువంటి ఇబ్బంది ఇబ్బందులు చేస్తున్నామని ఆమె అన్నారు.

జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి వెంకటలక్ష్మి మాట్లాడుతూ... నాగర్ కర్నూల్ జిల్లాలోని అంగన్వాడి సెంటర్ 1131 ఉన్నాయని దాదాపు అన్ని సెంటర్లు నడుస్తున్నాయని పాఠశాల ఆవరణంలో ఆవరణలో ఉన్న అంగన్వాడి సెంటర్ మిడ్ డే మిల్స్ సహకారంతో పిల్లలకు భోజనం వస్తది కల్పిస్తున్నామని అనంతరం పిల్లలకు ద్వారా పాటలు పాటలు వినిపిస్తున్నామని ఆమె తెలిపారు స్వచ్ఛంద సంస్థలు అచ్చంపేట కోనేరు.

ఆర్ డి టి వారి సహకారంతో పిల్లలకు గర్భిణీ స్త్రీలకు ఎటువంటి ఆటంకం లేకుండా భోజనం వసతులు కల్పిస్తున్నామని పోషకహారాలందిస్తున్నామని, ప్రభుత్వానికి వచ్చే అన్ని సౌకర్యాలు వాళ్లకు అందిస్తున్నామని ఆమె అన్నారు.

బుధవారం రోజు నాగర్ కర్నూల్ నియోజకవర్గం తాడూరు మండలం ఇంద్రకల్ గ్రామంలోని అంగన్వాడి సెంటర్ ను 1 తనిఖీ చేసి గర్భిణీ స్త్రీలతోని పోషకాహారం అందిస్తున్నాయని అడిగి తెలుసుకుని అక్కడున్న అధికారులకు చక్కగా అందియాలని ఎటువంటి ఇబ్బందులు కలగొని ఆదేశించారు.

పిల్లలకు పోషకాహారం అందియాలని మీరు ఏమైనా అందించిన ఎడల కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో సి డిపో సంగీత సూపర్వైజర్ వనిజ అంగన్వాడి టీచర్స్ సుజాత గర్భిణీ స్త్రీలు కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.



# NC23 లో జాయిన్ అయిన సాయి పల్లవి

యువ సామ్రాట్ నాగ చైతన్య, దర్శకుడు చందూ మొండేటి పాన్ ఇండియా చిత్రం #NC23 ప్రీప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. దాదాపు నెల రోజుల క్రితమే ప్రీ ప్రొడక్షన్ పనులు ప్రారంభించిన టీమ్, త్వరలోనే సినిమా షూటింగ్‌ని ప్రారంభించేందుకు ప్లాన్ చేస్తోంది. బన్నీ వాసు ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, తెలుగుతో పాటు హిందీలో అనేక కల్ట్ హిట్‌లను అందించిన ప్రముఖ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ బ్యానర్ పై నిర్మాత అల్లు అరవింద్ ఈ చిత్రాన్ని సగర్వంగా సమర్పిస్తున్నారు.ప్రీప్రొడక్షన్ వర్క్స్‌లో భాగంగా, నిన్న సినిమాలో హీరోయిన్ కూడా టీమ్‌తో జాయిన్ అయ్యారు. అయితే ఈ రోజు మేకర్స్ ఆమె ఎవరో వెల్లడించారు. వెరీ బ్యూటీఫుల్, ట్యాలెంటెడ్ హీరోయిన్ సాయి పల్లవి వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కనున్న ఈ ప్రతిష్టాత్మక సినిమాలో హీరోయిన్ గా టీంలో చేరారు. నాగచైతన్య, సాయి పల్లవి గతంలో సూపర్ హిట్ 'లవ్ స్టోరీ' చిత్రంలో కలిసి పనిచేశారు. కొత్త సినిమాలో తమ అద్భుతమైన కెమిస్ట్రీతో మనల్ని ఉర్రూతలూగించబోతున్నారు. #NC23 నాగ చైతన్య, చందూ మొండేటి ఇద్దరికీ అత్యంత భారీ బడ్జెట్ చిత్రం అవుతుంది. హై ప్రొడక్షన్, టెక్నికల్ స్టాండర్డ్స్‌తో గ్రాండ్‌గా ఈ సినిమా రూపొందనుంది. కేవలం ప్రీ ప్రొడక్షన్ పనులకే నిర్మాతలు మంచి బడ్జెట్‌ను వెచ్చిస్తున్నారు.ఈ చిత్రానికి సంబంధించిన ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను మేకర్స్ త్వరలో అనౌన్స్ చేస్తారు.



# దేవతలు తథాస్తు అన్నారేమో

నయనతార మీడియా ముందుకు రావడమే అరుదు. సినిమా ప్రమోషన్లలో కూడా ఆమె పాల్గొనరు. 'జవాన్' ప్రమోషన్‌కే ఆమె హ్యాండిచ్చేశారు. కానీ రీసెంట్‌గా చెన్నయ్‌లో అనుకోకుండా మీడియాకు చిక్కారు నయన్. ఈ సందర్భంగా 'జవాన్' గురించి మాట్లాడారు. "నేను చిన్నప్పట్నుంచీ షారుఖ్ వీరాభిమానిని. 'దిల్‌వాలే దిల్హానియా లేజాయింగే' ఓ యాభై సార్లు చూసుంటా. ఆయన్ను డైరెక్ట్‌గా చూస్తే చాలు అనుకునేదాన్ని. ఓ ఫంక్షన్‌లో ఆయన్ను కలిసే అవకాశం దొరికింది. అప్పుడు ఆయన నాతో 'నిన్ను బాలీవుడ్‌కి తీసుకెళ్లిపోతా..' అంటూ సరదాగా అన్నారు. ఆ సమయంలో బహుశా తథాస్తు దేవతలు 'తథాస్తు' అన్నారేమో. ఆయన సినిమాతోనే బాలీవుడ్‌లో అడుగుపెట్టా. బాలీవుడ్‌లో నా తొలి సినిమా ఇంత విజయం సాధించడం చాలా ఆనందంగా ఉంది." అంటూ చెప్పుకొచ్చారు నయన్. మరి బాలీవుడ్‌లో కంటిన్యూ అవుతారా? అనడిగితే "కేరక్టర్ నచ్చితే ఏ భాషలోనైనా చేస్తా.." అని సింపుల్‌గా సమాధానమిచ్చేశారు నయనతార.



# ఆ వార్తల్లో నిజం లేదు!

ఇటీవలే 'ఖుషి' చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చింది అగ్ర కథానాయిక సమంత. ప్రస్తుతం ఆమె విరామ సమయాన్ని ఆస్వాదిస్తున్నది. ఈ నేపథ్యంలో సమంత తదుపరి సినిమా ఏమిటన్నది అభిమానుల్లో ఆసక్తిని పెంచుతున్నది. సల్మాన్‌ఖాన్ సరసన ఈ భామ నటించబోతున్నదని గత కొద్ది రోజులుగా వార్తలొస్తున్నాయి. విష్ణువర్ధన్ దర్శకత్వంలో అగ్ర నిర్మాణ కరణ్‌జోహార్ నిర్మించనున్న ఈ భారీ ప్రాజెక్ట్‌లో సమంతను నాయికగా ఖరారు చేశారని బాలీవుడ్‌లో కథనాలొచ్చాయి. వీటిపై సమంత స్పందించింది. ఇటీవల ఇన్‌స్టాగ్రామ్ ద్వారా అభిమానులతో ముచ్చటించిన ఆమె తన తదుపరి సినిమాల గురించి మాట్లాడింది. సల్మాన్‌ఖాన్‌తో తాను నటిస్తున్నట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదని పేర్కొంది. 'ప్రస్తుతం నేను పూర్తిగా విశ్రాంతి తీసుకుంటున్నా. సినిమాల విషయంలో మరింత సెలెక్టివ్‌గా ఉండాలనుకుంటున్నా. రొటీన్ కథల్లో అస్సలు నటించను. దక్షిణాదితో పాటు హిందీలో కూడా ఆఫర్లొస్తున్నాయి. ఏదైనా సినిమా ఖరారైతే ఆ వివరాల్ని వెంటనే మీతో పంచుకుంటా' అని చెప్పింది.



# రవితేజతో ఆటపాట

దేశవ్యాప్తంగా ఉన్న బిజీయ్యస్ట్ హీరోయిన్లలో రష్మిక మందన్న ఒకరు. భాషలకు అతీతంగా సినిమాలు చేస్తూ పాన్ ఇండియా హీరోయిన్ అయిపోయారామె. సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో రణబీర్ కపూర్‌తో కలిసి ఆమె చేస్తున్న 'యానిమల్' సినిమా డిసెంబర్లో విడుదల కానుంది. అలాగే తెలుగు, తమిళ భాషల్లో రూపొందుతున్న 'రెయిన్‌బో' సినిమాలో కూడా ఆమె నటిస్తున్నారు. ఇక 'పుష్ప 2' ఎలాగూ ఉంది. ఇప్పుడు ఇదంతా దేనికంటే.. ఇంత బిజీగా ఉండికూడా మరో సినిమాకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేశారట రష్మిక. అది కూడా సాదాసీదా సినిమాకాదు. రవితేజ, మలినేని గోపీచంద్‌ల సినిమా. డాన్‌శీను, బలుపు, క్రాక్ సినిమాలతో ఇప్పటికే హ్యాట్రిక్ హిట్లను ఖాతాలో వేసుకున్న కాంబినేషన్ ఇది. మరి వీరిద్దరి నాలుగో సినిమా అంటే అంచనాలు ఏ స్థాయిలో ఉంటాయో అర్థం చేసుకోవచ్చు. ఇప్పుడు వీరిద్దరికి తోడు రష్మిక కూడా జత కలిసిందంటున్నారు. రవితేజ, రష్మిక కలిసి నటించడం ఇదే ప్రథమం. ఇద్దరి ఎనర్జీ లెవల్స్ పీక్స్‌లో ఉంటాయి. ఇక ఎంటర్‌టైన్‌మెంట్‌కి కొదువుండదు. 'క్రాక్' మాదిరిగానే వాస్తవ సంఘనల ఆధారంగా ఈ కథను తయారు చేశారట మలినేని. క్రాక్, వీరసింహారెడ్డి చిత్రాలకు మాటలు రాసిన సాయిమాధవ్ బుర్రానే ఈ సినిమాకి కూడా సంభాషణలు అందిస్తున్నారని విశ్వసనీయ సమాచారం. ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ దశలో ఉన్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ అక్టోబర్ 20 నుంచి మొదలుకానున్నట్టు తెలిసింది.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com